క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 7న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. వడ్డేపల్లి, విజయపాల్‌కాలనీ ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో వివరించారు.

మృతురాలి నేత్రాల సేకరణ

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండల కేంద్రానికి చెందిన మేకల ప్రమీల అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. కాగా మృతురాలి కుటుంబ సభ్యుల అనుమతితో ప్రమీల నేత్రాలను ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య సిబ్బంది సోమవారం సేకరించారు.

13న రహదారి దిగ్బంధం

కాజీపేట: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం జాప్యం చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 13న విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఇన్‌చార్జ్ చిలువురు ఆశీర్వాదం పిలుపునిచ్చారు. కాజీపేటలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ముదిరాజ్ ప్లేస్‌మెంట్ రాష్ట్ర కన్వీనర్‌గా రాకేష్



కాజీపేట: ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ తెలంగాణ రాష్ట్ర యూనియన్ ప్లేస్‌మెంట్ కన్వీనర్‌గా నరసింహుల రాకేష్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈమేరకు కాజీపేట మండలం సోమిడి గ్రామానికి చెందిన రాకేష్‌కు నియామక పత్రాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ సోమవారం అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కట్ల శ్రీనివాస్, పులి దేవేందర్, ఉడుత మహేందర్, సుంచు ప్రశాంత్, కుమారస్వామి, దువ్వ వేణు, దువ్వ నవీన్ పాల్గొన్నారు.

ట్రస్మా డివిజన్ కమిటీ ఎన్నిక



రాంబాబు, అధ్యక్షుడు



దేవేందర్, కార్యదర్శి

హసన్‌పర్తి: తెలంగాణ రికగ్నైజ్డ్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (ట్రస్మా) హసన్‌పర్తి డివిజన్ (హసన్‌పర్తి, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి) కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా ఆకుతోట రాంబాబు (సుజాత పాఠశాల), ప్రధాన కార్యదర్శిగా తూముల దేవేందర్ (కేరళ హైస్కూల్), కోశాధికారిగా ఎన్.సుధీర్‌కుమార్ (విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్), ఉపాధ్యక్షుడిగా బి.యాదగిరి (న్యూ మోడల్ స్కూల్), సహాయ కార్యదర్శిగా దూడ రమేష్ (శ్రీ చైతన్య హైస్కూల్), కమిటీ సభ్యులుగా డి.సాంబయ్య (కెరీర్ మోడల్ స్కూల్), వి.చంద్రమోహన్ (శివాని స్కూల్), టి.స్వామికుమార్ (ఎల్బీట్యూడ్ స్కూల్), సలహాదారుడిగా జగన్మోహన్(ఎస్వీఆర్) ఎన్నికయ్యారు.

మార్కెట్‌లో వసతులు కల్పించాలి

వరంగల్ రూరల్: వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌లో వసతులు కల్పించడంతో పాటు పెంచిన ఐదు శాతం అద్దెను తగ్గించాలని వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మికి కూరగాయల మార్కెట్ వర్తక సంఘం నాయకులు సోమవారం వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ కమిటీ వర్తక సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బూర్గుపెల్లి శ్రీనివాస్, కోశాధికారి మల్లూరి బాబురావు పాల్గొన్నారు.

వరంగల్ రూరల్: వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పదవీకాలం ఆరునెలలు పెంచడంతో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఓరియంటేషన్ ప్రోగ్రాం

కాశీబుగ్గ సెంటర్: నగరంలోని ప్రతాప్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్సెస్సీ పశ్న పత్రాల తయారీకి సంబంధించిన ఓరియంటేషన్ ప్రోగ్రాంను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ కృష్ణమూర్తి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం నర్సింహరావులు పాల్గొని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం తాళ్లపల్లి ప్రకాశ్, స్కూల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలని వినతి

కాశీబుగ్గ సెంటర్: ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలల యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏబీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డీఈఓ వాసంతికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగమయ్య గుడి వీధిలోని పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, స్కూల్ బ్యాగులు, బస్సులు, విద్యార్థులు అడ్మిషన్ చేసుకొని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.

‘అసాంఘిక’ అడ్డా..

- డ్రగ్స్, మందుబాబులకు నిలయంగా ఆర్టీసీ క్వార్టర్స్
- శిథిలావస్థకు చేరిన భవనాలు

హన్మకొండ: నగరం నడిబొడ్డున ఉన్న ఆర్టీసీ క్వార్టర్స్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. రాంనగర్‌లోని టీఎస్ ఆర్టీసీ హనుమకొండ డిపో ఎదుట, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు క్యాంపు కార్యాలయ సమీపంలోని క్వార్టర్స్ మద్యపాన ప్రియులకు, డ్రగ్స్ సేవించే వారికి అనువుగా మారినట్లు ప్రచారం జరుగుతోంది.

రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలు

క్వార్టర్స్ గదులు ఖాళీగా.. జనజీవనానికి సంబంధం లేకుండా ఉండడంతో చీకటి పడగానే అసాంఘిక కార్యకలాపాలు కూడా జరుగుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా పోలీసు, ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాక విషపురుగులు, పందులకు నిలయంగా మారడంతోపాటు పెంపకందారులు వాటిని స్థావరంగా చేసుకుని దాణా కూడా తెచ్చి పెడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని నగరవాసులు కోరారు.



శిథిలావస్థకు చేరిన ఆర్టీసీ స్టాఫ్ నివాస గృహాలు

‘విద్యారంగానికి బడ్జెట్‌లో తగ్గిన నిధులు’

విద్యారణ్యపురి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు పెంచాల్సింది పోయి తగ్గించడంపై ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నాయకులు కాకతీయ యూనివర్సిటీ రోడ్డులోని నయీంనగర్ వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రతులను దహనం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పీడీఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి మొగిలి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం విద్యారంగానికి కేవలం 6.57శాతం నిధులను మాత్రమే కేటాయించిందని విమర్శించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ వరంగల్ నగర అధ్యక్ష, కార్యదర్శులు రాచకొండ రంజిత్, శివ, బాధ్యులు వంశీ, అర్జున్, ముషారఫ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ బాధ్యులు

అర్హులకు పథకాలు అందించాలి



ఖిలా వరంగల్: ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించేలా చొరవ చూపాలని వరంగల్ కలెక్టర్ గోపి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు అందించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించి లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై 43 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ, శ్రీవత్స, డీఆర్‌డీఓ సంపత్ రావు, అధికారులు పాల్గొన్నారు.

హిందువులకు ఉచిత గర్భాలయ దర్శనం కల్పించాలి



మాట్లాడుతున్న జయపాల్‌రెడ్డి

నయీంనగర్: మహాశివరాత్రి పర్వదినాన హిందువులందరికి ఉచిత గర్భాలయ శివలింగ స్పర్శ దర్శనం కల్పించాలని విశ్వహిందూ పరిషత్ వరంగల్ మహానగర్ అధ్యక్షుడు కేశిరెడ్డి జయపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాలయం వ్యాపార కేంద్రం కాదని, ఆధ్యాత్మిక కేంద్రంగా ఎండోమెంట్ శాఖ వారు చూడాలని సూచించారు. వీహెచ్‌పీ వరంగల్ మహానగర కార్యదర్శి శ్రీరామ్ ఉదయ్ మాట్లాడుతూ దేవాలయల్లో టోకెన్ల పద్ధతి పెట్టడం వలన కార్మికులు, కర్షకులు, కూలీలు, పేద, మధ్యతరగతి హిందువులు గుడికి రాలేని దుస్థితి నెలకొందని ఆయన ఆందోళ వ్యక్తం చేశారు.

నగదు రహిత వైద్యంపై హర్షం

హన్మకొండ అర్బన్: ఉద్యోగులు, ఉపాధ్యాయ, పెన్షనర్లకు నగదు రహిత వైద్యం కోసం బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.700 కోట్లు కేటాయించడంపై టీఎన్జీవోస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరి వేణుగోపాల్, కోశాధికారి టి.రాజేష్, కేంద్ర సంఘ ఉపాధ్యక్షుడు శనిగల శ్యాంసుందర్, జిల్లా నాయకులు మోయిజ్, చీకటి శ్రీనివాస్, రాజేష్‌ఖన్నా, లక్ష్మి ప్రసాద్, రాజ్యలక్ష్మి, పావని, యమున, సరస్వతి, పృథ్వి, రాజీవ్, పైడి రాజు, మల్లేశం, అశోక్, ప్రణయ్ పాల్గొన్నారు.

ఆరెకుల ఐక్యత చాటాలి

కాశిబుగ్గ: ఈనెల 15న హైదరాబాద్ ఉప్పల్‌లో జరగనున్న ఆరెకుల సంక్షేమ భవనం నిర్మాణ పూజ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరెకులస్తులు తరలివచ్చి ఆరెకుల ఐక్యతను చాటాలని తెలంగాణ రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్, ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈమేరకు శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్‌లో ఆరె సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులస్తులందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

భాషా పండితుల జేఏసీ నిరసన

విద్యారణ్యపురి: భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ భాషా పండితుల జేఏసీ ప్రతినిధులు హనుమకొండ, వరంగల్ డీఈఓల కార్యాలయాల వద్ద సోమవారం సాయంత్రం నిరసన తెలిపారు. పదోన్నతుల షెడ్యూల్‌లోనే తమకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో భాషా పండితుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చక్రవర్తుల శ్రీనివాస్, హనుమకొండ, వరంగల్ జిల్లాల బాధ్యులు సొల్లేటి లక్ష్మీనారాయణ, ఎఫ్ఎస్ అలీ, భద్రయ్య, శ్రీహరి, రవికుమార్, రమేష్, పూర్ణచందర్ ప్రసాద్, కుమారస్వామి, నాగరాజు, వెంకటేశ్వర్లు, గౌస్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ను వినియోగించుకోవాలి



కంటి పరీక్షలు చేయించుకుంటున్న శ్రీవత్స

వరంగల్ రూరల్: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించే కంటివెలుగును మార్కెట్‌లోని ఉద్యోగులు, కార్మికులు, రైతులు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ శ్రీవత్స తెలిపారు. సోమవారం మార్కెట్‌లో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి ప్రసాదరావు, వైద్యఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి, కార్యదర్శి రాహుల్, చందర్‌రావు, ఎం.డి.బియాబాని, లాషరీఫ్, జన్ను భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

మగ్గం వర్క్‌పై మహిళలకు శిక్షణ

నయీంనగర్: నాబార్డు, సహాయ సోషల్ సర్వీస్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు చెందిన 30 మంది మహిళలకు 15 రోజుల పాటు మగ్గం వర్క్‌పై శిక్షణ ఇవ్వనున్న కార్యక్రమాన్ని 54వ డివిజన్ హనుమాన్‌నగర్‌లో నాబార్డ్ ఏజీఎం ఎల్.చంద్రశేఖర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదగడానికి, ఆర్థికంగా బలపడడానికి మగ్గం వర్క్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. హనుమకొండ మెప్మా పీడీ భద్రునాయక్ మాట్లాడుతూ మహిళలు ఎస్‌హెచ్‌జీ గ్రూపుల పొదుపులు సక్రమంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుంటి రజిత, ఖాదీ బోర్డ్ ఆర్‌ఓ సీహెచ్.అశోక్‌కుమార్, శ్రీనివాస్, కార్యదర్శి ఏ.సాంబాచారి, కరుణ, కవిత, రమ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెప్మా పీడీ భద్రునాయక్

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి రెడ్డి

మామునూరు: బూత్‌స్థాయి నుంచి బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు మరింతగా కృషి చేయాలని, ప్రతి ఇంటి గోడలకు పువ్వు గుర్తును అతికించాలని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి సూచించారు. ఈమేరకు ఖిలా వరంగల్ మండలం మామునూరు శివారులోని ఓ ఫంక్షన్ హాల్‌లో 43వ డివిజన్ అధ్యక్షుడు మల్లాడి రామ్‌రెడ్డి అధ్యక్షతన డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బన్న ప్రభాకర్, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి మాదిరెడ్డి దేవేందర్‌రెడ్డి, డివిజన్ ఇన్‌చార్జ్ పిట్టల రాజు, ఎర్ర రాములు, బండారి రవీందర్, వంశీ, బన్న అనిల్, కందిక రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అశ్రునయనాల మధ్య ‘జీకే’ అంత్యక్రియలు

వరంగల్: అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడిన వ్యాపారి, బీజేపీ నాయకుడు గంధం కుమారస్వామి(52) అంత్యక్రియలు సోమవారం సాయంత్రం బాలాజీనగర్ శ్మశానవాటికలో జరిగాయి. తనను మాజీ సర్పంచ్ సాంబేశ్వర్, అతని భార్యతో పాటు మరో వ్యక్తి వేధింపులకు గురిచేయడం వల్ల తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు వీడియో తీసి వాట్సప్ గ్రూపుల్లో షేర్ చేసి ఆదివారం ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ వీడియో ఆధారంగా మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్‌తో పాటు వేధింపుల సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

ఆత్మహత్యపై ఆరా

సాంబేశ్వర్, అతని భార్య ప్రమీల, కోట విజయకుమార్‌ల వేధింపులతోనే తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడు జీకే భార్య ఇచ్చిన ఫిర్యాదుతో ఈకేసును పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని సీపీ ఆదేశించినట్లు తెలిసింది. కాగా, ఉద్రిక్తత పరిస్థితులు నెలకొంటాయనే ఉద్దేశంతో పోలీసులు భారీ బందోబస్తు మధ్య అంత్యక్రియలు నిర్వహించారు.

సంక్షిప్తంగా

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

ఖిలా వరంగల్: క్రీడల్లో రాణిస్తున్న వరంగల్ రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 30 మంది విద్యార్థులకు 1975 -85వ టెన్త్ బ్యాచ్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను సోమవారం పంపిణీ చేశారు.

విగ్రహాల ఊరేగింపు

న్యూశాయంపేట: ఈనెల 7, 8, 9వ తేదీల్లో వరంగల్ నగరంలోని చింతల్ ప్రాంతంలోని భక్తహనుమాన్ దేవాలయంలో పంచాయుత రామలింగేశ్వరస్వామి, లలిత త్రిపుర సుందరి అమ్మవారు, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. ఈమేరకు ఆ విగ్రహాలను స్థానిక మైసమ్మ గుడి నుంచి హనుమాన్ దేవాలయం వరకు మేళతాళాలతో భక్తులు సోమవారం ఊరేగింపుగా తీసుకువచ్చారు.

కనకం రాజేందర్‌కు నంది అవార్డు

హసన్‌పర్తి: తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు, హసన్‌పర్తికి చెందిన కనకం రాజేందర్ అలియాస్ ఆర్టిస్ట్ రాజు.. నంది అవార్డు అందుకున్నారు. తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం రాత్రి జరిగిన కార్య క్రమంలో స్టేషన్ ఘన్‌పురం ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నుంచి అవార్డు స్వీకరించారు.

బ్రహ్మకుమారి వైష్ణవికి అవార్డు ప్రదానం

వరంగల్: డాక్టర్ ఆఫ్ డివినిటీ అండ్ సోషల్ సర్వీసెస్ అవార్డు -2023ను రాజయోగ మెడిటేషన్ ట్రైనర్ బ్రహ్మకుమారి వైష్ణవి అందుకున్నట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు.

అంధత్వం లేని తెలంగాణే ధ్యేయం

ఖిలా వరంగల్: అంధత్వం లేని తెలంగాణను నిర్మించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్థానిక కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ అన్నారు. వరంగల్ పడమరకోటలోని అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని సోమవారం ఆమె ప్రారంభమైంది.

పద్మశాలి ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

కాజీపేట అర్బన్: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పద్మశాలి ఉత్తమ ఉద్యోగులను హనుమకొండ హంటర్ రోడ్డులోని బీసీ నేత హాస్టల్ భవన్‌లో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. రిపబ్లిక్ డే సందర్భంగా ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్న 20మంది పద్మశాలి ఉద్యోగులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోడం రవిప్రకాష్, రఘువరన్, ప్రధాన కార్యదర్శి ధర్మదేవ్, నాగరాజు, సత్యనారాయణ, సురేష్, మురళీకృష్ణ, రాజమౌళి, లింగమూర్తి, సాయిరాజ్, మధుమోహన్ పాల్గొన్నారు.

చట్టం అమలుకు సహకరించండి

హన్మకొండ అర్బన్: వయోవృద్ధుల సంరక్షణ చట్టం అమలుకు చొరవ తీసుకోవాలని గోపాలపురం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు కోరారు. ఈమేరకు కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలెక్టరేట్‌లో సోమవారం కలిసి కోరారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి తీరాల యుగంధర్, కొండబత్తిని రాజేందర్, కోశాధికారి మలహర్‌రావు పాల్గొన్నారు.

విద్యార్థినుల ప్రతిభ

హసన్‌పర్తి: యాదాద్రి దేవస్థాన ఆవరణంలో శ్రీదుర్గ నృత్యాలయ విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 56వ డివిజన్ గోపాలపురంలోని శ్రీదుర్గ నృత్యాలయానికి చెందిన గంప శైలజ శిష్య బృందం రేవ, చన్విత, భవిష్య, మాధురి, స్నిగ్ధ, అక్షయ, సిరి, క్రిషిలు ప్రదర్శించిన ప్రదర్శనలను ఆకట్టుకున్నాయి.

కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌ను కలిసిన నేతలు



వరంగల్: పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పాదయాత్రలో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన ఏఐసీసీ రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌ఠాక్రేను కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, మడిపెల్లి కృష్ణగౌడ్, నల్గొండ రమేష్, ఈవీ.శ్రీనివాస్, నమిండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

డీసీపీని కలిసిన సీడబ్ల్యూసీ చైర్మన్

కాజీపేట అర్బన్: సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఎ.బారిని సీడబ్ల్యూసీ చైర్మన్ అన్నమనేని అనిల్ చందర్‌రావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీపీకి పుష్పగుచ్ఛం అందజేశారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన

ఖిలా వరంగల్: వరంగల్ పడమరకోటలో అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం అన్నప్రాసన, బాలామృతం పంపిణీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ హాజరై చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అనంతరం బాలింతలు, గర్భిణులు, చిన్నారుకులకు పోషకాహారాన్ని అందజేశారు.

ధర్నాను విజయవంతం చేయండి



కాశిబుగ్గ: హైదరాబాద్‌లోని లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట ఈనెల 9వ తేదీన జరగనున్న ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రగతిశీల హమాలీ, మిల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్‌టీయూ) వరంగల్ జిల్లా అధ్యక్షుడు పసునూరి రాజు పిలుపునిచ్చారు. ఈమేరకు ధర్నాకు సంబంధించిన కరపత్రాలను శివనగర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అసంఘటిత కార్మికుల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించాలని పాలకులకు విన్నవించినాపట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ డివిజన్ అధ్యక్షుడు మోహన్, వెంకటయ్య, చిన్నస్వామి, రాజయ్య, వెంకట ఎల్లయ్య, చిరంజీవి, లక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వాలను ఎండగట్టేందుకే జోడో యాత్ర



రామన్నపేటలో సాగుతున్న జోడో యాత్ర

రామన్నపేట: కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసేందుకు హాథ్ సే హాథ్ జోడో యాత్రను ప్రారంభించినట్లు పార్టీ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. టీపీసీసీ పిలుపు మేరకు జోడో యాత్రలో భాగంగా 29వ డివిజన్ రామన్నపేటలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి, ఆర్య వైశ్య ఫంక్షన్ హాల్ నుంచి మొదలుపెట్టిన పాదయాత్ర.. గాంధీ విగ్రహం, గంగపుత్ర సంఘం, ఎస్సీకాలనీ మీదుగా బొంద్రాయి వరకు సాగింది. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు అంజన్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ కౌన్సిలర్ బుద్ధ జగన్, డివిజన్ అధ్యక్షులు ఓరుగంటి పూర్ణ, చెన్నమల్లు, జన్ను పృథ్వీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనధికార నిర్మాణాల తొలగింపు



అనధికార నిర్మాణాన్ని తొలగించిన సిబ్బంది

వరంగల్ అర్బన్: వరంగల్ 14వ డివిజన్ దేశాయిపేటలో అనధికారికంగా నిర్మించిన ఏసీ షెడ్, కాంపౌండ్ వాల్‌ను జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సభ్యులు సోమవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా బల్దియా సిటీ ప్లానర్ వెంకన్న మాట్లాడుతూ టీఎస్ బీపాస్ ద్వారా అనుమతి పొందిన తర్వాత మంజూరు చేసిన ప్లాన్ (నక్షా) ప్రకారం ఎలాంటి అతిక్రమణలు లేకుండా భవనాలు నిర్మించుకోవాలని సూచించారు. అనధికారికంగా స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, బల్దియా అధికారులు, డీఆర్‌ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

భూ కబ్జాదారులపై చర్య తీసుకోవాలి

ఖిలా వరంగల్: భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేష్ కోరారు. ఈమేరకు వరంగల్ కలెక్టరేట్‌లో కలెక్టర్ గోపిని సీపీఐ నేతలతో కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నర్సంపేట మండలం మాధన్నపేట రోడ్డు సమీపంలోని ప్రభుత్వ భూముల్లో 10ఏళ్ల క్రితం గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న నిరుపేదలకు పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని పేర్కొన్నారు. సర్వే నంబర్ 111, 720, ఇతర అసైన్డ్ భూముల్లో రియల్ ఏస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గోవర్దన్, గద్దం నాగరాజు, పిట్టల సతీష్, మమత, శైలజ, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



దీక్ష చేస్తున్న సేవాలాల్ సేనా నాయకులు

హన్మకొండ: బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, పండుగ నిర్వహణకు ప్రతిజిల్లాకు రూ.10 లక్షల నిధులు కేటాయించాలని సేవాలాల్ సేనా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కునుసోతు మురళి నాయక్ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని, ఆరోజు ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని కోరుతూ హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కు వద్ద సేవాలాల్ సేనా ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేశారు. దీక్షలో జ్యోతిబాయి, హీరాలాల్ నాయక్, రామకృష్ణ నాయక్, అంజినాయక్, సుమన్ నాయక్, వెంకటేష్ నాయక్, అనిల్ నాయక్, నవీన్ నాయక్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం

హసన్‌పర్తి: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి దేవన్నపేట టోల్‌గేట్ వద్ద పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. హాథ్ సే హాథ్ జోడో యాత్ర ప్రారంభించడానికి ములుగు జిల్లాకు సోమవారం వెళ్తున్న సందర్భంగా దేవన్నపేట వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టీపీసీసీ అధ్యక్షుడికి గజమాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు సంగాల ప్రేమ్‌కుమార్, కిరణ్, ఆరెల్లి వెంకటస్వామి, జె.రవి, వీనస్, పొన్నాల రఘు, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, బుచ్చిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సాయిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ తోకల లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.